


"ఏం గురువుగారూ! ఇవ్వాళ మూడులో లేరు. ఎప్పుడూ జోకులేస్తూ అందరిని నవ్వించేవాళ్ళు. సీరియస్‌గా ఉన్నారు" జోగినాథం అడిగాడు తన బాసు సింగినాధాన్ని.

సింగినాధం సీరియస్‌గా నవ్వాడు.

సింగినాధం, జోగినాథం ఆ రోజు ఇన్‌స్పెక్షనుకు వచ్చారు ఆ బ్రాంచికి. హైదరాబాద్ నుంచి ఐదు గంటలు ప్రయాణం చేసి వచ్చేసరికి అలిసిపోయారు. ఖరీదైన హోటల్లో రూము తీసుకొని కాసేపు ఫ్రెష్‌అప్ అయి బ్రాంచికి పోదామనుకున్నారు.

ఫ్రెష్‌అప్ అయి మంచం మీద శయనించినప్పుడు జోగినాథం పై రకంగా తన సందేహాన్ని సంధించాడు శరంలాగా.

"నిన్న ఎమ్‌సెట్ రిజల్ట్స్ వచ్చాయి. చూశావుగా?" నాందిగా అన్నాడు సింగినాధం.

జోగినాథం ఉలిక్కిపడ్డాడు.

"అవును సార్! ఆ సంగతి మర్చేపోయాను- అన్నట్లు మీవాడు కూడా రాశాడని చెప్పినట్లు గుర్తు. ర్యాంక్ బాగా వచ్చిందా?"

"అది వస్తే ఈ కథ ఎందుకు? రాలేదు."

"అంటే... ఏ కాలేజీలో సీటు రాదా?"

"ఏమో, మెరిట్‌లో రాదు. డొనేషన్ కడితే రావచ్చేమో కాని కట్టే స్తోమత నా దగ్గర లేదు. అందుకే మొదట్నుంచి వాడ్ని బాగా చదువుకొని ర్యాంకు తెచ్చుకోమని చిలక్కి చెప్పినట్లు చెప్పాను... సినిమాలు, షికార్లు, స్నేహితులతో సరదాలు" కోపంగా అన్నాడు.

"ఆ వయసు అటువంటిది గురువుగారూ. మీరు కోపడ్డా అది అంతే! క్షనం చూసీ చూడనట్లు ఊరుకోవాలి" జోగినాథం జోకొట్టాడు.

"సర్లేవయ్యా! నా బాధ నీకేం అర్థమవుతుంది? నాలాంటి పరిస్థితులు నీకెదురైతే అప్పుడు తెలుస్తుంది" సింగినాధం విసుక్కున్నాడు.

"ఎమ్‌సెట్‌దేముంది సార్? ఈ సంవత్సరం కాకపోతే వచ్చే సంవత్సరం ర్యాంక్ తెచ్చుకోవచ్చు. దానికి విచారించడమెందుకు?"

"పోలా! ఒక సంవత్సరం వృధాగా పోలా! వాడి స్నేహితులంతా ముందుకెళ్ళిపోలా. వీడు మిగిలి పోలా!" సింగినాధం వాపోయాడు.

"జీవితంలో ఒకరితో పోలిక ఏంటి మనకు? ఎవరి జీవితాలు వాళ్ళవి. అందరూ ఒకేసారి పుడతారా? అంతా ఒకేసారి పోతారా? ఎవరి రాతలు వాళ్ళవి. జోగినాథం వేదాంతంలోకి వెళ్ళిపోయాడు.

కానీ నేను నీలాగా సరిపెట్టుకోలేకపోయాను. వాడ్ని నాలుగుతన్నాను. బాగా తిట్టాను. అదీ ఇన్నాళ్ళూ ముద్దు చేసిన నా భార్య కూడా వాడికి బడిత పూజ చేసింది. వాడి మూలంగా సంఘంలో

ప్రెస్టేజ్ పోయింది" దుఃఖంతో అన్నాడు సింగినాథం.

"చాలా పొరపాటు చేశారు సార్"! బాధగా అన్నాడు జోగినాథం.

"అంటే! తప్పినవాణ్ని నెత్తినెక్కించుకోవాలా!"

"అక్కర్లేదు కాని... దండించకూడదు... మంచి మాటలు చెప్పాలి. వాడు కావాలని ర్యాంకు పోగొట్టుకోడు కదా!" అన్నాడు జోగినాథం.

"శ్రద్ధ ఏదీ? ఇరవై నాలుగు గంటలు చదివితే ఎందుకు రాదు?"

"పొరపాటు... ఈ కాలంలో చదువుతోపాటు కాస్త లక్ ఉండాలి సార్! అది లేకుండా ఎంత కష్టపడ్డా ఫలితం ఉండదు" జోగినాథం అన్నాడు.

"అయితే ఏం చెయ్యాలంటావు...?" విసుగ్గా అన్నాడు.

"ఆ సమయంలోనే పిల్లవాడికి ధైర్యం చెప్పాలి. ఎటూగాని వయస్సులో వాళ్ళకేమీ అర్థం కాదు. అప్పుడు తల్లిదండ్రులన్నా మాట సాయంతో కొండంత అండగా నిలబడాలి" చెప్పాడు జోగినాథం.

"అంత సహనం మాలో లేదు"

"మీకొక కథ చెబుతాను వింటారా?"

"చెప్పు. క్యాంప్ అయ్యేదాకా, అంటే ఈవారం రోజులు నువ్వు ఏం చెప్పినా నేను వినాల్సిందే! కానీ..."

"మా పక్కింట్లో ఓ ముచ్చటైన జంట ఉండేది. వాళ్ళకు లేకలేక ఒక అమ్మాయి పుట్టింది. బంగారు బొమ్మ. ఇంటర్ మంచి మార్కులతో పాసైంది. ఎమ్‌సెట్‌కు కోచింగ్ కూడా తీసుకుంది. రాసింది. రిజల్ట్స్ వచ్చాయి. వాళ్ళ లెక్చరర్లు కూడా ఆమెకు మంచి ర్యాంక్ వస్తుందని చెప్పారు. తీరా పరీక్షల్లో జరిగిన అవకతవకల వల్ల ఆమెకు ర్యాంకు గల్లంతయింది. ఆ పాప సిగ్గుతో చితికిపోయింది. ఎవరి ఎదుటకు రావడానికి సాహసించలేకపోయింది. ఇంతలో ఆమె తల్లిదండ్రులు ఇంటికొచ్చారు. ఆమెకు ర్యాంకు రాలేదని తెలుసుకొని బాధపడ్డారు. ఆమెను ఓదార్చారు. మరునాడు ఆ పాప తల్లిదండ్రులకు వారి సర్కిల్లో కొంచెం అగౌరవం జరిగింది. కొంతమంది హేళనగా మాట్లాడారు.

అసలే సెన్సిటివ్ అయిన ఆమె తల్లి తట్టుకోలేక యింటికొచ్చి కూతుర్ని కేకలేసింది. తండ్రి కూడా నాలుగు మాటలు అన్నాడు. అంతే! తెల్లారి చూసేసరికి ఆ పాప శవమైపోయింది."

"ఏమైంది?ఎలా జరిగింది?" సింగినాథం ప్రశ్న.

"ఏముంది? అసలే ఆ పాప డిప్రెషన్‌లో ఉంది. దానికి తోడు ఆమె తల్లిదండ్రులు తూలనాడేటప్పటికి బాగా సెన్సిటివ్ అయిన ఆ అమ్మాయి మనసు గాయపడింది. రాత్రికి రాత్రి పురుగుల మందు త్రాగేసింది. అంతే బంగారు బొమ్మ బూడిదగా మారిపోయింది" జోగినాథం ఏడ్చాడు అది చెబుతూ.

సింగినాథానికి కూడా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"అరే ఊరుకో! వాళ్ళెవరో చచ్చిపోతే నువ్వు ఏడవటం ఎందుకు? ఊరుకో!" సింగినాథం ఓదార్చాడు.

"ఆ చచ్చిపోయింది ఎవరో కాదు సార్. నా కూతురు..." జోగినాథం బోరుమన్నాడు.

"వ్వాట్! ఇన్నాళ్ళూ నాకీ విషయం చెప్పలేదు... జబ్బు చేసి చచ్చిపోయిందని మటుకు చెప్పావు ఒకసారి" సింగినాథం ఆశ్చర్యపోతూ అన్నాడు.

"లేకపోతే... నేనే హత్యచేశానని ఎలా చెప్పను సార్! దానిది ఆత్మహత్య కాదు... హత్య నేను చేసిన హత్య. మాటలతో దాని మనసును ముక్కలు చేశాను... ఆ సున్నిత మనస్కురాలు అందుకే మరణించింది. లేకపోతే బ్రతికేది ఇప్పుడు డాక్టరుగా ఉండేది" కళ్ళు తుడుచుకున్నాడు.

"ఏంటో! ఈకాలం చదువులు పిల్లలకు ధైర్యాన్ని ఇవ్వటం లేదయ్యా. విజ్ఞానంతో పాటు కాసింత విచక్షణా జ్ఞానం కలిగించటం లేదు... ఎనీ హౌ... ఐయామ్ సారీ" ఓదార్చాడు.

"ఇంతకీ ఇది జరిగి ఎంతకాలమైంది?"

"ఐదు సంవత్సరాలు దాటింది సార్! కానీ అది మటుకు నాకు ఎప్పుడూ కళ్ళముందు కదులుతూ ఉంటుంది. ఈ ఎమ్‌సెట్ రిజల్ట్స్ వచ్చిన రోజు అస్సలు మర్చిపోలేను. సింధు నాకు దూరమైనా ఆమె బాల్యం, ఆమె మాటలు నాకు ఎప్పుడూ గుర్తుకొస్తూనే ఉంటాయి. అందుకే సార్ విద్యార్థుల తల్లిదండ్రులకు నాదొక విన్నపం. ర్యాంకు రాలేదని పరీక్షల్లో మార్కులు బాగా రాలేదని ఎవరినీ దండించవద్దు సార్. ఎవరి అదృష్టం కొద్దీ వాళ్ళకొస్తాయి. చదువుకు కృషికి పెద్ద సంబంధం లేదు. క్షణికావేశంలో ఆ పసివాళ్ళను దండించి వాళ్ళ భవిష్యత్తు నాశనం చెయ్యవద్దు. చేతనైతే ధైర్యం నూరిపొయ్యండి. వాస్తవాల్ని ఎదుర్కొని జీవితాల్ని మలచుకొనే ధైర్యం వాళ్ళకివ్వండి. చాలు..." సింగినాథం ఏడుస్తున్న జోగినాథంను బుజ్జగించాడు.

## పాయసం పద్యాలు!

### పురస్కారాల గురించి

పురస్కారాల ఎంపికలో 'దుర్నీతి'
నేరమే! తేలితే విచారణలో-
ప్రాసిక్యూట్ చేయాలి విధించి
శిక్ష, ప్రకటించాలి వివరణతో!

* * *

అప్పుడిక న్యాయం జరూరు
అవుతుంది, నాట్యరాణి!
తుడుచుకొంటుంది కన్నీరు
భారత కళా సాంస్కృతిక వాణి!!

### ఉన్న విషయం!

పిరుదులపై నాట్యం చేస్తేనే
నిన్న అమ్మాయి పెళ్ళికి 'పర్‌ఫెక్టివ్'
ఇప్పుడు 'అతిశ్రద్ధ' వల్ల జడలు మాయం
పైగా జానెడు బెత్తెడు ఆపై 'డిఫెక్టివ్'

### తమిళమార్కు

రాజకీయ కక్ష సాధింపు తమిళ మార్కు
ఊపిరాడనివ్వని 'జైలు' సీసాకార్కు
పులుల సపోర్టు వైగోపై రిమార్కు
'తడాఖా' చూపడం ఆమె జన్మహక్కు!

- పాయసం సుబ్రహ్మణ్యా మహర్షి



సింగినాథం, జోగినాథంలు ఆఫీసుకొచ్చారు [illegible] ఆలస్యంగా. ఆ రోజు ఇన్‌స్పెక్షన్ [illegible]కోలేదు. అందరి స్టాఫ్‌ను పరిచయం చేసుకుంటే చాలనుకున్నారు. మేనేజర్ త్రియంబకం ఒక్కొక్కళ్ళని పరిచయం చేశాడు.

"జోసెఫ్... చదివింది ఇంజనీరింగు. చేస్తున్నది గుమస్తాగిరి" నవ్వుతూ పరిచయం చేశాడు మేనేజరు.

కాని. సింగినాథం నవ్వలేకపోయాడు. పరీక్షగా అతని ముఖంలోకి చూశాడు. జోసెఫ్‌లో ఏమాత్రం తొట్రుపాటు లేదు. చిరునవ్వుతో షేక్‌హ్యాండ్ ఇచ్చాడు.

అందరితో పరిచయమయ్యాక సింగినాథం, జోసెఫ్ ముందుకొచ్చి కూర్చున్నాడు.

"ఎన్నేళ్ళయింది మీరు ఇక్కడ జాయినై!" సింగినాథం అడిగాడు.

"రెండేళ్ళయింది సార్" జోసెఫ్ చెప్పాడు.

"ఏం చదివారు?"

"బిటెక్"

"వ్వా! అంత చదివి క్లరికల్ పోస్టుకొచ్చారా?"

"ఈ ఉద్యోగం దొరికింది. వచ్చేశాను."

"అంటే, ఇంజనీరింగు వైపు మీకిష్టం లేదా?"

"వైనాట్... కాని ఎన్ని అప్లై చేసినా రాలేదు."

"పర్సెంటేజ్ తగ్గిందా?"

"నో డైబ్భైపైనే వచ్చింది... కాంపిటీషన్ అలా వుంది" చెప్పాడు జోసెఫ్.

"పాపం! అంత చదువు చదివి ఇలా గుమాస్తాగిరి... అందులో ఇంటర్ క్వాలిఫికేషన్ పోస్టు చేయటానికి సిగ్గుగా లేదు?"

"నేనెందుకు సిగ్గుపడాలి? నాలాంటి వాడికి తగిన ఉద్యోగం చూపించలేని ప్రభుత్వం సిగ్గుపడాలి. ఈ సమాజం సిగ్గుపడాలి. నా తల్లిదండ్రుల్ని, అన్నదమ్ముల్ని, చెల్లెళ్ళని పోషించుకోవడానికి ఈ ఆధారమైనా దొరికిందని గర్వపడుతున్నాను."

"ఈజిట్‌సో!"

"ఎంప్లాయిమెంట్ అంత కష్టంగా వుందా?"

"ఆమీరు పూర్వకాలం వాళ్ళు. మీకాలంలో డిగ్రీ పాస్ కాగానే ఉద్యోగాలొచ్చేవి. కాని ఇప్పుడు ఏ డిగ్రీకి విలువ ఉండటం లేదు. కాలేజీలు పెరిగిపోయాయి. ప్రతి సంవత్సరం వేలమంది డిగ్రీలతో బయటకొస్తున్నారు.

కాలేజీలు పెట్టడంలో, సీట్లు పెంచడంలో ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ బయటకొచ్చే క్వాలిఫైడ్ నిరుద్యోగులకు ఉద్యోగం చూపించ డంలో లేదు. కాలేజీలు, సీట్లు కోర్సులు పెరుగుతున్నంత వేగంగా మన సొసైటీలో అవకాశాలు, ఉద్యోగాలు పెరగడం లేదు. దాని గురించి ఎవరు ఆలోచిస్తున్నారు. కొందరైతే ఉద్యోగాలు చూపించడం ప్రభుత్వం బాధ్యత కాదంటారు కూడా" జోసెఫ్ ఉద్వేగంతో చెప్పాడు.

"ఫారిన్ ట్రై చెయ్యలేదా?" సింగినాథం సాలోచనగా అడిగాడు అతని వంక చూస్తూ.

జోసెఫ్ నవ్వాడు. విరగబడి నవ్వాడు. అతని కళ్ళెంబడి కన్నీరు కారేదాకా నవ్వాడు.

"భ్రమ! విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఏ కొద్దిమంది అదృష్టవంతులకో, అందరికీ కాదు. పైగా ఫారిన్ వెళ్ళిన వారంతా సుఖపడ్డం లేదు. ప్రతిభకు తగ్గ మంచి ఉద్యోగాలు చేయడం లేదు. నాకు తెల్సిన ఒక ఫ్రెండ్ ఎమ్.బి.ఎలో గోల్డు మెడలు తీసుకొని గల్ఫు హోటల్లో కాఫీ కప్పులు కడుగుతున్నాడు. కొందరు పెట్రోలు బంకుల్లో బాయ్స్‌గా పనిచేస్తున్నారు. అటువంటి వాళ్ళతో పోల్చుకుంటే నేను గౌరవంగా ఒక మంచి సంస్థలో మంచి ఉద్యోగం చేస్తున్నానని గర్విస్తున్నాను. ఆఫ్టరాల్ శాలరీ ఈజ్ నాట్ ది ఓన్లీ క్రయిటేరియా" జోసెఫ్ చెప్పాడు.

"నిజమే కాని... ఈ మాత్రం ఉద్యోగానికి అన్నాళ్ళు కష్టపడి ఎమ్‌సెట్ కోచింగ్ తీసుకోవడం ఎందుకు? అన్ని వేలు తగలేసినా కోచింగ్ తీసుకొని లక్షలు ఖర్చుపెట్టి ప్రొఫెషనల్ కోర్సు చేయడమెందుకు? ఇంటర్‌తో స్టాప్ చేసి ఇదే ఉద్యోగానికి వచ్చి ఉండొచ్చుగా?" సింగినాథం అడిగాడు.

"ఆశ చెడ్డది సార్! మన చుట్టూ వున్న గుడ్ ఎగ్జాంపుల్స్‌కు ఇన్‌స్పైర్ అయి చదువుతాం. కాని ఇలా జరుగుతుందని కలలు కనలేం కదా! అఫ్ కోర్స్ నేను కలలు కనడం లేదు. మంచి ఉద్యోగమొస్తే వెళతాను. కాని ఆ అవకాశం వచ్చేట్లు కనపడ్డం లేదు..." చెప్పాడు బాధగా జోసెఫ్.

ఆ రాత్రి మేనేజర్ వాళ్ళింట్లో విందు ఇచ్చాడు. మేనేజరు వాళ్ళ అమ్మాయి సరస్వతి చాలా చెలాకీగా మాట్లాడుతోంది. మెరుపుతీగలాగా తిరుగుతూ వడ్డించింది.

"ఏమ్మా! ఏం చదువుతున్నావు?" జోగినాథం అడిగాడు.

"బిసియే" చెప్పింది.

"ఏం? ఇంజనీరింగుకు ట్రై చెయ్యలేదా?" సింగినాథం అడిగాడు.

"ఓఁ! ట్రై చేశాను. కాని సీటు రాలేదు" చెప్పింది.

"దురదృష్టం ఒక్క మార్కులో ఆమెకు ఇంజనీరింగ్‌లో సీటు తప్పిపోయింది. ఈయేడు మళ్ళీ రాయిద్దామనుకుంటున్నాను. తనే రాయనంది. ఈ కంప్యూటర్ కోర్సులో చేరాను కాబట్టి పర్వాలేదంది" మేనేజరు త్రయింబకం చెప్పాడు.


"అంకుల్! నాకు తెలీకడుగుతాను. ఇంజనీరింగ్ అయినా మెడిసిన్ అయినా దేనికోసం చదువుదామనుకుంటాం?" సరస్వతి సూటిగా అడిగింది.

"డాక్టరు, ఇంజనీర్లు అయితే భవిష్యత్తు బాగుంటుందని, మంచి ఉద్యోగాలు దొరుకుతాయని" జోగినాథం చెప్పాడు.

"ఆ ఉద్యోగాల్లో రెస్పెక్టు ఉంటుంది. గ్లామర్ ఉంటుంది" సింగినాథం చెప్పాడు.

నవ్వింది సరస్వతి... దానిమ్మ గింజల్లాంటి పళ్ళు బయటపెట్టి ముత్యాలు దొర్లి పడ్డాయేమోనని సింగినాథం కిందకు చూశాడు.

"సైన్సు పెద్దగా డెవలప్ కానప్పుడు, టెక్నాలజీ ఇంతగా అభివృద్ధి చెందనప్పుడు మన కళ్ళకు ఆ రెండు ఉద్యోగాలే గొప్పగా కనిపించాయి. కాని నేడు ఎన్నో మంచి ఉద్యోగాలు వచ్చాయి. డాక్టరు, ఇంజనీరు కంటే చాలా మంది ఎక్కువ సంపాదిస్తున్నారు. సంపాదనకు, గౌరవానికి



సంబంధం ఉంది కదూ" సరస్వతి చెప్పింది.

"నాకేం అర్థం కాలేదమ్మా!" జోగినాథం అన్నాడు.

"నీ ఉద్దేశ్యం పూర్తిగా చెప్పు" సింగినాథం అడిగాడు.

"ఈరోజు కంప్యూటర్ ప్రోగ్రామర్లు రెండు చేతుల్తో సంపాదిస్తున్నారు. కంపెనీ ఎగ్జిక్యూటివ్‌లు నాలుగు చేతుల్తో సంపాదిస్తున్నారు. సైంటిస్టులు సంపాదనతోపాటు అఖండమైన గౌరవాన్ని పొందుతున్నారు. లెక్చరర్లు, బ్యాంకు ఆఫీసర్లు, గ్రూప్ వన్ ఆఫీసర్లు, యు.పి.పి.యస్.సి ఆఫీసర్లు, ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసర్లు, మెడికల్ రిప్రెజెంటేటివ్‌లు... ఇంకా చాలా మంది ఎంతో ఎక్కువ సంపాదిస్తున్నారు" సరస్వతి చెప్పుకుంటూ పోయింది.

".... అదండీ దాని వాదన. అందుకని మళ్ళీ ఎంసెట్ రాయకుండా ఈ కంప్యూటర్ కోర్సులోనే పాతుకుపోయింది. మా అమ్మాయి తెలివి మీద మాకు నమ్మకముంది" త్రయంబకం చెప్పాడు.

"అస్సలు ఇప్పుడున్న ఉద్యోగావకాశాలు చూస్తూ ఉంటే కేవలం ఎంసెట్ కోచింగ్ కోసం అన్ని వేలు, లక్షలు ఎందుకు తగలేస్తున్నారు తల్లిదండ్రులు, నాకు అర్థం కాదు" సరస్వతి అందంగా వాపోయింది.

"జీవితం అందంగా వుండాలంటే సర్దుకుపోవడం నేర్చుకోవాలి అంకుల్!" కాసేపటికి తనే అంది.

"అందుకు లేని వాటి గురించి ఆలోచించకుండా, అందుబాటులో ఉన్న అందాల్ని అనుభవించాలి" జోగినాథం చెప్పాడు.

"అదే బుద్ధిమంతుల లక్షణం" త్రయంబకం చెప్పాడు.

"అన్నట్లు అంకుల్! మీ పిల్లలు ఎంసెట్ రాశారా? ర్యాంకు వచ్చిందా?" ఆసక్తిగా అడిగింది సరస్వతి.



"రాలేదు. అందుకే బాధపడుతున్నాను" చెప్పాడు సింగినాథం.

"బ్లెస్సింగ్ యిన్ డిస్‌గైజ్, డోంట్ వర్రీ! అతనికి ఇంతకంటే మంచి భవిష్యత్తు ఉండొచ్చు" సరస్వతి చెప్పింది.

"అవును. ఎందుకుండకూడదు?" జోగినాథం అన్నాడు.

"ఏమో!" సింగినాథం అన్నాడు.

రాత్రి పది దాటిపోయింది. త్రయంబకం ఇంటి నుంచి బయటపడేసరికి.

సరస్వతిని చూసేసరికి సింగినాథం మనసు కుదుటపడింది. అంతకుముందు ఎంసెట్‌లో ర్యాంకు రాకపోతే ఎందుకు పనికిరాకుండా పోతాడనుకున్నాడు. కాని, సరస్వతి తెగింపు, ఆమె చదువుతున్న చదువు చూసి సింగినాథంకు కొంచెం ధైర్యం వచ్చింది.

తన కొడుకు అనంతనాథంపై జాలి కలిగింది. అతడు బండెడు పుస్తకాలు ముందేసుకొని కూర్చొని చదవటం గుర్తుకు వచ్చింది. తను మంచి కోచింగ్ యిప్పించకపోయినా కష్టపడి చదివాడు పాపం! అదృష్టం కలిసి రాలేదు...

అతని మనసంతా అనంతనాథ్ నిండిపోయాడు. తను కొడుతున్నప్పుడు అతను చూసిన జాలి చూపులు, తిడుతున్నప్పుడు అతని మొహంలో కనిపించిన రోషం అన్నీ గుర్తుకొచ్చాయి.

ఎప్పుడెప్పుడు ఇంటికిపోయి అతన్ని ఓదారుద్దామా అని మనస్సు ఉవ్విళ్ళూరింది. తను తప్పు చేశాడు. పశువులా ప్రవర్తించాడు. ఎదిగే పిల్లాడ్ని సున్నిత మనస్కుడ్ని ముందు వెనుక ఆలోచించకుండా శారీరకంగా, మానసికంగా హింసించాడు.

ఆ వారం రోజుల ఇన్‌స్పెక్షన్‌లో జోసెఫ్ మరింత దగ్గరయ్యాడు. అతను నిరుద్యోగులుగా ఉన్న తనతోపాటు ఇంజనీరింగు చేసిన స్నేహితులను కొందరిని పరిచయం చేశాడు. తనలాగే అదే సంస్థలో చిన్న ఉద్యోగంలో ఎంతమంది చేరింది వివరాలు ఇచ్చాడు.

## కళ్యాణి లుక్

'శేషు' చిత్రంతో కావేరిగా తెలుగు పరిచయం అయిన ఈ భామ ఆ పేరు అచ్చిరాకపోవడంతో కల్యాణిగా పేరు మార్చుకుని 'ఔను వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు' సినిమాలో నటించింది. ఆ పేరు అదృష్టమో ఏమో కానీ మొత్తానికి 'ఔను వాళ్ళిద్దరూ ఇష్టపడ్డారు' సినిమా సూపర్ హిట్ అవడంతో కల్యాణికి మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం ఈ మళయాళీ భామ తెలుగులో జగపతిబాబు సరసన 'కబడ్డీ... కబడ్డీ... అనే చిత్రంలో నటిస్తోంది.

అలాగే... మళ్ళీ రెండు మూడుసార్లు సరస్వతితో మాట్లాడే అవకాశం కలిగింది. ఆమె పాజిటివ్ అవుట్‌లుక్ అతనికెంతో నచ్చింది. ఎంసెట్‌లో తప్పడంలో ఏ ప్రళయం ముంచుకు రాలేదనిపించింది. వాస్తవాలతో పోలిస్తే ఎంసెట్‌లో సెలెక్ట్ అయినా కాకపోయినా ఒకటే అనిపించింది.

వారం రోజులు గడిచిపోయాయి.

ఆఘమేఘాల మీద ఇంటికొచ్చి వాలాడు సింగినాథం. భార్య జాంబవతి గంతులేస్తూ ఎదురురాలేదు. పిల్లాడు అనంతనాథం ఎగురుకుంటూ ఎదురు రాలేదు. కొంచెం నిశ్శబ్ద వాతావరణం పేరుకున్నట్లుగా తోచింది.

"ప్రయాణం కులాసాగా సాగిందా?" జాంబవతి పరామర్శ.

"సరే... మన శుంఠ కనబడ్డేం? ఫ్రెండ్సుతో బయటికెళ్ళాడా?" ఆత్రంగా అడిగాడు.

మూసి వున్న గది తలుపులకేసి వేలు పెట్టి చూపించింది జాంబవతి.

"ఓ! చదువుకుంటున్నాడా?వెధవ! కాస్త రెస్టు తీసుకోవచ్చుగా... అయినా నువ్వన్నా చెప్పద్దు... చదివితే బుర్ర వేడెక్కిపోతుందని... బాబూ అనంతనాథ్! బయటకురా!" పిలిచాడు.

జాంబవతి నోట్లో గుడ్డ కుక్కుకుంది.

సింగినాథం విస్తుపోయాడు.

నేరుగా వెళ్ళి తలుపు తోశాడు. గడియపెట్టి ఉంది... తట్టాడు... కాసేపటికి తెరుచుకుంది.

ఎదురుగా చింత నిప్పుల్లాంటి కళ్ళతో అనంతనాథ్.

జుట్టు విరబోసుకుని మాసిపోయిన బట్టలతో...

"బాబూ అనంత్ ఏంటి అలా వున్నావు?" ముందుకు పోబోయాడు.

"ఎవరు నువ్వు?" కొట్టొచ్చినట్లు అడిగాడు అనంత్‌నాథ్.

"నేనురా... నీ తండ్రిని..." చేతులు చాచి అతన్ని దగ్గరకు తీసుకోబోయాడు.

అనంత్‌నాథ్ విసురుగా అతన్ని తోసివేసి గదిలో యింకో మూలకు పారిపోయాడు.

"ఒరే!ఆగరా! ఏంటా పరుగు" విస్తుపోతూ వెంబడించాడు.

"డోంట్ టచ్‌మి... నాకెవరూ లేరు... నాన్న లేడు... అమ్మ లేదు... అయామ్ అలోన్..." అరిచాడతను.

బిత్తరపోయి నిల్చుండిపోయాడు సింగినాథం.

"నన్ను మర్చిపోయావురా! ఏదో కాస్త తిట్టినంత మాత్రాన కొట్టినంత మాత్రాన,

[illegible]ను మర్చిపోయావురా... [illegible]న్న ఎలా కంటికి రెప్పలా [illegible]గా" ఆశ్చర్యపోతూ అడిగాడు.

[illegible]పుట్ ఐ సే గెట్‌పుట్" భీకరంగా [illegible]యాడు.

సింగినాధంకు జంకు కలిగి గది నుంచి బయటకొచ్చాడు. వెనకాల విసురుగా తలుపులు వేసిన చప్పుడు.

ఎదురుగా భార్య జాంబవతి ఏడుస్తూ నిలబడింది.

"జాంబవతి! ఏంటిది?" వాడి ప్రవర్తన రోజు రోజుకు వింత వింతగా మారిపోతోంది. లోపలకు రానివ్వడం లేదు... అన్నానికి కూడా సరిగా రావడం లేదు... ఎవరినీ గుర్తు పడుతున్నట్లు లేడు వాడు" ఏడ్చేసింది.

సింగినాధం నిశ్చేష్టుడైపోయాడు.

ఆ తర్వాత జాంబవతి అతని ప్రవర్తన గురించి వివరించింది... తనకేదో భయంగా ఉందని చెప్పింది. సింగినాధం తనకు బాగా తెల్సిన డాక్టర్ని బ్రతిమాలి ఇంటికి తీసుకువచ్చాడు అతన్ని చూడమని.

డాక్టర్ని చూడగానే కస్సుమని లేచాడు అనంతనాధ్.

"నాకేమైంది? ఐయామ్ ఆల్‌రైట్! డాక్టరెందుర్కు వచ్చాడు? గెటవుట్! ఐ సే గెటవుట్ అరిచాడు వెర్రికోపంతో.

డాక్టరు అతన్ని సమీపించి పరీక్ష చేయబోతే పారిపోయాడు. అతని వంక కోపంగా చూశాడు... తిట్టాడు.

"ఎందుకింత హడావుడి చేస్తున్నారు? నాకేమన్నా పిచ్చి పట్టిందనుకున్నారా? ఐయామ్ ఆల్‌రైట్! తలుపులేసుకున్నాడు.

బయటకొచ్చిన తర్వాత సింగినాధం అడిగాడు డాక్టర్ని.

"అయామ్ సారీ! అతనికి మెంటల్ షాక్ వచ్చింది. ఇప్పటికే లేటు చేశారు. వెంటనే సరియైన ట్రీట్‌మెంట్ యిప్పించకపోతే పర్మెనెంట్‌గా పిచ్చివాడైపోతాడు" డాక్టరు నిదానంగా చెప్పాడు.

"ఎంత డబ్బు ఖర్చయినా పర్వాలేదు. మందులివ్వండి..." ఏడుపు ఆపుకుంటూ చెప్పాడు సింగినాధం.

"నో సైక్రియాట్రీ కేసు... వెంటనే మెంటల్ డాక్టర్‌కు చూపించాలి. స్పెషలిస్టులు ట్రీట్‌మెంట్ చేయాల్సిన కేసు ఇది..." చెప్పి డాక్టరు వెళ్ళిపోయాడు.

"హుం ఈ ఎంసెట్ క్రేజ్ ఇంత పని చేసింది. వాడు డాక్టర్ కావాలి, ఇంజనీరు కావాలి అని చిన్నప్పటి నుంచి అఘోరించేదానివి ఇప్పుడేమయ్యాడు. పాగల్ అయ్యాడు. లోకంలో ఇంకో ఉద్యోగం లేదూ, ఐతే డాక్టర్ లేదా ఇంజనీరే కావాలా?" ఏడుస్తూ చిందులేశాడు సింగినాధం.

"ఏమండీ అబ్బాయికేమైంది?" బిత్తరపోయి అడిగింది.

"మెంటల్ వచ్చింది. అయినా వారం రోజులుగా ఏం చేస్తున్నావు? డాక్టరు దగ్గరికి తీసుకుపోద్దూ!"

"నేను... వాడు గదిలోంచి బయటకు రావడం లేదు. వాడు ఫ్రెండ్స్ వచ్చినా మీరెవరో నాకు తెలీదంటున్నాడు..." బాధగా చెప్పింది.

మరునాడు ఎంతో ప్రయత్నం మీద నలుగురి సహాయంతో సైక్రియాటిస్టు దగ్గరకు బలవంతంగా తీసుకుపోయాడు సింగినాధం కొడుకును.

ఆ డాక్టరు అన్ని పరీక్షలు చేశాడు. కొన్ని గంటల తర్వాత చెప్పాడు... "ఇది తొందరగా తగ్గదు. మీరు కొంచెం ఆలస్యం చేశారు. ట్రీట్‌మెంట్ కనీసం ఆరునెలలు తీసుకోవాలి. జీవితంలో మళ్ళీ రాకుండా అప్పుడప్పుడూ మందులు వాడుతూ ఉండాలి..."

"అసలు ఇదేం జబ్బు?" సింగినాధం అడిగాడు ఉండబట్టలేక.

"జబ్బుతో ఏం పని? మీరు చేసిన వెధవ పనికి వచ్చింది. ఎంసెట్ ఎంసెట్ అని ఊరికే అతనిపై ప్రెషరు పెట్టారు... ఆ చదువుల ఒత్తిడికి, ఆ పోటీకి మీ మాటలకు తట్టుకోలేకపోయాడు. తన గౌరవం కుటుంబ గౌరవం పోయిందని బాధ. తన భవిష్యత్తు కుప్పకూలిపోయిందని ఇంకో బాధ. ఇంకా ఎన్నో రకాలుగా అతని సున్నితమైన మనస్సు నలిగిపోయింది... ఆ టైంలో తల్లిదండ్రులు మంచి మాటలు, మంచి ట్రీట్‌మెంట్ ఎంతో మేలు చేసేవి. కాని అతని బాధ అర్థం చేసుకోకుండా... మీరు కూడా పదిమందిలో ఒకరిలా అతన్ని చిత్ర హింసలు పెట్టారు. ఇలానే మానసికంగా... దాంతో ఆ ఒత్తిడికి అతని మెదడు తట్టుకోలేకపోయింది."

"డాక్టర్! మా అబ్బాయి కండిషన్..." జాంబవతి అడిగింది.

"ఆఁ ప్రస్తుతం పిచ్చివాడు... అతను మామూలు మనిషి కావాలంటే కేవలం నా మందులు పని చెయ్యవు... మీ ప్రవర్తన ముఖ్యం. ఈ పరిసరాలు ముఖ్యం" అంటూ డాక్టర్ వాళ్ళతో ఎలా నడుచుకోవాల్సింది వివరించాడు.

"అనంత్... ఇంటికి పోదాం పద!" సింగినాధం అన్నాడు.

"నేను రాను... నాకిక్కడే బాగుంది" చెప్పాడు అనంత్.

"బాబూ! ఇది మెంటల్ హాస్పిటల్. ఇక్కడ మనకేం పని?" బుజ్జగించింది జాంబవతి.

పిచ్చి చూపులు చూస్తూ అనంత్‌నాధ్ తల్లిదండ్రుల వెంబడి కదిలిపోయాడు.

"నాకనిపిస్తుంది... ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సింది. పేషెంటులకు కాదు. ముందు తల్లిదండ్రులకి ఇవ్వాలి. ఎంసెట్ క్రేజ్‌లో కొట్టుకుపోతూ... వాళ్ళ పిల్లల్ని మరమనుషులుగా ట్రీట్ చేస్తున్న ఈ మూర్ఖ తల్లిదండ్రులకివ్వాలి. అప్పుడు కాని దేశంలో పిచ్చివాళ్ళ సంఖ్య అరికట్టలేం..." డాక్టరు నర్సుతో అన్నాడు నిట్టూరుస్తూ. "చదువుల వేలం వెర్రిలో పడి చదువుకుంటున్న... పిచ్చివాళ్ళకు జీవితం అంటే ఏమిటో తెలియపర్చాలి..." నర్సు బాధపడుతూ చెప్పింది.

"చదువే జీవితం కాదు... జీవితంలో చదువులు ఒక భాగం మాత్రమే. జీవితం చాలా గొప్పది..." మెంటల్ డాక్టర్ చెప్పాడు కన్నీరు తుడుచుకుంటూ.

❃

## మళ్ళీ ప్రేమలో...!

ప్రపంచ సుందరి సుస్మితాసేన్ మళ్ళీ ప్రేమలో పడిందట. మోడల్‌గా ఇప్పుడిప్పుడే రాణిస్తున్న రణ్‌దీవ్ హూడాపై ఆమె మనసు పారేసుకుంది. రణ్‌దీప్ మీరా నాయర్ 'మాన్‌సూన్ వెడ్డింగ్'లో ప్రముఖ పాత్ర వహించిన ఆ వ్యక్తిని సుస్మిత లోకల్ డిస్కోలో చూసి మనసు పారేసుకుంది. వీరిద్దరూ కలిసి ప్రస్తుతం డిస్కోలలో, రెస్టారెంట్స్‌లో తమ ప్రేమను పంచుకుంటున్నారు. ఈ ఎఫైర్ అయినా పెళ్ళికి దారి తీస్తోందో లేక మధ్యలోనే ఫట్ మంటుందో వేచి చూడాల్సిందే.

